చెరువులో పడి యువకుడి మృతి

కోటపల్లి, సెప్టెంబర్ 5 : కోటపల్లి మండలం రాజారం గ్రామ పరిధిలోని కావర కొత్తపల్లికి చెందిన తలండి శ్రావణ్ (30) మృతి చెందాడు. బంధువుల సంవత్సరీకం ఉండటంతో బుధవారం చెరువులో స్నానానికి వెళ్లిన శ్రావణ్ గల్లంతయ్యాడు. పోలీసులు వచ్చి సాయంత్రం వరకు చెరువులో గాలించినా ఆచూకీ లభించలేదు. గురువారం మత్స్యకారులను తీసుకువచ్చి చెరువులో గాలించగా శ్రావణ్ మృతదేహం లభించినట్లు ఎస్ఐ రాజేందర్ వివరించారు. రాజేందర్ తండ్రి తలండి సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

గంజాయి మొక్కలు పెంచుతున్న వ్యక్తి అరెస్ట్

తాండూర్, సెప్టెంబర్ 5 : తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తంగళ్లపల్లిలో గంజాయి మొక్కలను పెంచుతున్న కోయ గణేశ్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తాండూర్ ఎస్ఐ డీ కిరణ్ కుమార్ తెలిపారు. గణేశ్ తన పెరటిలో గంజాయి మొక్కలను పెంచుతున్నాడని సమాచారం రావడంతో వారి ఇంటికి వెళ్లి తనిఖీ చేయగా నాలుగు గంజాయి మొక్కలు లభ్యం అయ్యాయి. వాటి విలువ సుమారు రూ. 40,000 వరకు ఉంటుందన్నారు. వెంటనే వాటిని స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయి అమ్ముతున్నట్లు, పెంచుతున్నట్లు తెలిస్తే 8712656575కి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు.

చికిత్స పొందుతూ మృతి

హాజీపూర్, సెప్టెంబర్ 5 : ప్రమాదవశాత్తు కిందపడి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందినట్లు హాజీపూర్ ఎస్ఐ గోపతి సురేశ్ తెలిపారు...ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం దొనబండ గ్రామానికి చెందిన మోతె సుధాకర్ (48) ఈ నెల 4న ఉదయం నిద్ర లేచి బయటకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి మెట్లపై నుంచి పడగా తలకు తీవ్ర గాయమైందన్నారు. వెంటనే సుధాకర్‌ను కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన తీసుకువెళ్లి చికిత్సను అందించారు. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారన్నారు. మృతుడి అన్న మోతె రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పశువులను వదిలితే జరిమానా

కన్నెపల్లి, సెప్టెంబరు 5 : కన్నెపల్లి మండల కేంద్రంలో పశువులు విచ్చల విడిగా తిరుగుతూ పంట పొలాల్లో చేరి పంటలను ధ్వంసం చేస్తున్నాయని కన్నెపల్లి పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్ తెలిపారు. ఎవరైనా పశువులను వదిలేస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఉత్తమ రైతు పురస్కార గ్రహీతకు సన్మానం

.గోనే శ్యామ్ సుందర్ రావును సన్మానిస్తున్న జేఏసీ నాయకులు

హాజీపూర్, సెప్టెంబర్ 5 : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ రైతు పురస్కారం అందుకున్న గోనే శ్యామ్ సుందర్‌రావ్‌ను జిల్లా కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో జేఏసీ నాయకులు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతుల పక్షాన నిరంతరం పరితపించే గొప్ప మనసున్న వ్యక్తి శ్యామ్ సుందర్ రావు అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు జయరావ్, శ్రీనివాస్, ప్రకాశ్, దాస్య, యూసుఫ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ

విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

దండేపల్లి, సెప్టెంబర్5: దండేపల్లి మండలంలోని లింగాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థి వెల్ది అభిరామ్ కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చాడు. హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి తెలంగాణ ఇంటర్ స్టేట్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబర్చి ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముత్యం నాగవర్మ, వ్యాయామ ఉపాధ్యాయుడు ముత్యం మహేందర్ అభినందించాడు.

ప్రతి ఒక్కరికీ ఉద్యోగ విరమణ తప్పనిసరి

అటెండర్‌ను సన్మానిస్తున్న ట్రైకార్ చైర్మన్ కోట్నాక తిరుపతి

దండేపల్లి, సెప్టెంబర్ 5: పదవీ విరమణ ప్రతి ఉద్యోగికీ సహజమని, పదవీ కాలంలో చేసిన సేవలు చిరకాలం గుర్తుండిపోతాయని తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆర్థిక అభివృద్ధి కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. దండేపల్లి మండలంలోని గుడిరేవు ప్రాథమిక పాఠశాలలో అటెండర్‌గా సేవలు అందించి పదవీ విరమణ పొందిన పుట్టపాక నారాయణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు రూ.40వేలు నారాయణకు అందించి ఔదార్యం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు ఉన్నారు.

నిబంధనలు పాటించని ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలి

బెల్లంపల్లి, సెప్టెంబర్ 5 :పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా యథేచ్ఛగా కొనసాగుతున్న వాటర్‌ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలని ఎంసీపీఐ(యూ) పట్టణ కార్యదర్శి పసులేటి వెంకటేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావుకు ఆ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెపల్లి రమేశ్, సతీశ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత

కాసిపేటలో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఆర్ఐ అంజన్‌కుమార్

తాండూర్, సెప్టెంబర్ 5 : మండలంలోని కాసిపేట ఎంపీయూపీఎస్ పాఠశాల విద్యార్థులకు గురువారం తాండూర్ రెవెన్యూ అధికారులు పాఠశాలకు వెళ్లి వారికి అవసరమైన పలు సర్టిఫికెట్లను అందజేశారు. ఆర్ఐ అంజన్‌కుమార్ మాట్లాడుతూ కాసిపేట్ స్కూల్‌లో 10 మంది విద్యార్థులు నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్ కోసం కుల నిర్ధారణ, ఆదాయం సర్టిఫికెట్లు అవసరమని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తహసీల్దార్‌కు తెలియజేశారు. దీంతో తహసీల్దార్ ఆదేశానుసారం పాఠశాలకు వెళ్లి అక్కడ స్థానికంగా ఉన్న మీసేవ ఆపరేటర్ లక్ష్మణ్‌ను పిలిపించి వారికి కావాల్సిన సర్టిఫికెట్లు పరిశీలించి వెంటనే ఆన్‌లైన్ చేసి ఇవ్వమని తెలియజేసినట్లు తెలిపారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు రెవెన్యూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

దవాఖాన గోడలకు ఎర్తింగ్

బెల్లంపల్లి, సెప్టెంబర్ 5 : బెల్లంపల్లి సింగరేణి ఏరియా దవాఖానలోని క్యాజువాలిటీ మహిళా వార్డు గోడలకు గురువారం ఎర్తింగ్ వచ్చింది. ఐదు రోజులుగా భారీ వర్షాలతో గోడలు ఎక్కడికక్కడ తడిసిపోయాయి. దీంతో ఒక్కసారిగా గోడలకు ఎర్తింగ్ రావడంతో రోగులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే అక్కడి రోగులను మరో వార్డుకు సిబ్బంది తరలించారు. క్యాజువాలిటీలో విద్యుత్ సరఫరా వైరింగ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందనే విమర్శలు ఉన్నాయి. ఫలితంగానే క్యాజువాలిటీలో ఎర్తింగ్ సమస్య తలెత్తిందన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వైద్యాధికారుల పర్యవేక్షణ లోపం రోగుల ప్రాణాలకు ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ వైరింగ్ అస్తవ్యస్తంతో పాటు దవాఖాన గోడలు పగుళ్లతో వర్షం నీరు లీకేజీతో తేమ పట్టడంతో ఎర్తింగ్ వచ్చింది. ఇప్పటికైనా పటిష్టమైన ఎర్తింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కార్మికులు కోరుతున్నారు.

పోగొట్టుకున్న పర్సును అందించిన పోలీసులు

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 5: మంచిర్యాల ట్రాఫిక్ ఏఎస్ఐ రామరాజు నిజాయితీ చాటున్నారు. గురువారం పట్టణంలోని బెల్లంపల్లి చౌరస్తాలో విధులు నిర్వహిస్తుండగా రోడ్డుపై ఒక పర్సు దొరకడంతో అందులో ఉన్న గుర్తింపు కార్డు ఆధారంగా విచారణ జరిపి తిలక్‌నగర్‌కు చెందిన సొడం హరీశ పర్సుగా గుర్తించారు. అతడిని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ఎస్ఐ సత్యనారాయణ సమక్షంలో తిరిగి అప్పగించారు.

పంటల సంరక్షణకు పద్ధతులు పాటించాలి

నస్పూర్, సెప్టెంబరు 5 : ప్రస్తుతం అధిక వర్షాల నుంచి పంటల సంరక్షణకు రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. పొలాల నుంచి మురుగునీటిని తీసివేయాలని, రాబోయే రెండు రోజుల్లో తేలిక పాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట పొలాల్లో మందులను పిచికారీ చేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలని తెలిపారు. వరి పంటలో ప్రస్తుతం దుబ్బు చేసే దశలో ఉందని, బ్యాక్టీరియా ఎండు ఆకు తెగులు ఆశించే అవకాశం రైతులు 0.2 గ్రాముల ప్లాంటామైసిన్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలని సూచించారు. వర్షాలు తగ్గిన తర్వాత ఎకరాకు 25 కిలోల యూరియా, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ రసాయన ఎరువులను పై పాటుగా పంటకు మొక్కకు మొదళ్లతో 7-10 సెంటీమీటర్ల దూరంలో పాదులు తీసి రసాయన ఎరువులను వేసి మట్టితో కప్పాలని సూచించారు.

కాసిపేట : ఉపాధ్యాయుడు నర్సింహను సన్మానిస్తున్న ఐటీడీఏ పీవో, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

రాధికను సన్మానిస్తున్న కలెక్టర్, డీఈవో

మందమర్రి ఫిల్టర్ బెడ్ పాఠశాలలో కేక్‌కట్ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు.

ఆసిఫాబాద్ టౌన్ : నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ కారం భద్రయ్య

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లోని అన్ని మండలాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో వేడుకలను నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉపాధ్యాయులను సన్మానించారు.

-నమస్తే నెట్‌వర్క్

సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలటౌన్, సెప్టెంబర్ 5: ఉపాధ్యాయ దినోత్సవాన్ని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నివాసంలో మాజీ రాష్ట్ర పతి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా ఉన్న సర్వేపల్లి రాధాక్రిష్ణ అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్రపతి పదవిని చేపట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్‌రావు, మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం, మంచిర్యాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంకం నరేశ్, నాయకులు తోట తిరుపతి, శ్రీపతి వాసు, సాగి వెంకటేశ్వర్‌రావు, గట్టయ్య, సుధీర్, సుంకరి రమేష్, పడాల రవీందర్, తాజుద్దీన్, దగ్గుల మధు, కాటంరాజు, హాజీపూర్ మండల అధ్యక్షుడు మొగిలి శ్రీనివాస్, మందపల్లి శ్రీనివాస్, తదితరులు న్నారు.

ఊట్నూర్ ఐటీడీఏలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

కాసిపేట, సెప్టెంబర్ 5 : కాసిపేట మండలంలోని మల్కేపల్లి ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అజ్మీరా నరసింహను ఘనంగా సన్మానించారు. ఊట్నూర్ ఐటీడీఏలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవంలో మంచిర్యాల జిల్లా ఐటీడీఏ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన నర్సింహను ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఖుష్పూ గుప్తా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఘనంగా సన్మానించారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు రాధికకు సన్మానం

కాసిపేట, సెప్టెంబర్ 5 : కాసిపేట మండలంలోని సోనాపూర్ ప్రైమరీ పాఠశాల ఎస్జీటీ ఉపాధ్యాయురాలు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు బొల్లు రాధికను ఘనంగా సన్మానించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ఎస్జీటీ విభాగంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎన్నికైన రాధికను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీఈవో యాదయ్య ఘనంగా సన్మానం చేశారు.

మందమర్రి, సెప్టెంబర్ 5: మందమర్రి పట్టణంలో పాలచెట్టు ఏరియాలోని ఫిల్టర్ బెడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎస్‌బీఐ మేనేజర్ శ్రీకాంత్ ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు టీ ఇన్నారెడ్డి, ఫిల్టర్ బెడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు సోమశేఖర్, శ్రీనివాస్, బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ మహేందర్, సీనియర్ అసిస్టెంట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 5: మహిళా తరంగిణి మమత ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులైన వీర్ల సరళాదేవి, దేవ ప్రమీల రాణి, తుల వేంకటేశ్వర రావు, కొండు వేంకటేశ్వర రావు, వీర్ల మల్లికార్జున్‌రావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రాచకొండ మంజుల కృష్ణా రావు, సెక్రటరీ ఇరుకుల్ల లత, సభ్యులు గోపగారి శ్రీదేవి గౌడ్, ఉక్కెం అంబిక, సలహాదారులు జ్యోత్స్నచంద్రదత్ పాల్గొన్నారు .

కోటపల్లి మండలం రాంపూర్‌లో..

తాండూర్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

చెన్నూర్ రూరల్ : కిష్టంపేట డిగ్రీ కళాశాలలో..

కాసిపేట : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సఖీ లయన్స్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు

దండేపల్లి : రిటైర్డ్ ఉపాధ్యాయులకు సన్మానం

పిల్లలకు పోషకాహారం అందించాలి

• ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత

లక్షెట్టిపేట,సెప్టెంబర్ 5: అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లలకు మంచి రుచికమైన పోషకపదార్థాలు కలిగిన ఆహారం అందించాలని సెంటర్ నిర్వాహకులకు ఐసీడీఎస్ సూపర్ వైజర్ మమత సూచించారు. గురువారం పోషణ అభియాన్ కార్యక్రమంలో బాగంగా మున్సిపాలిటీలోని ఇటిక్యాల అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహించే కార్యక్రమాలను ఆమె పరిశీలించారు. కొత్తగా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రీస్కూల్ గురించి వివరించారు. తల్లులతో పాటు పిల్లలను ప్రతి రోజూ బరువు తూకం వేయాలని వయస్సుకు తగిన బరువుకంటే తక్కువ ఉంటే సరైన బరువు పెరిగే విధంగా అదనపు ఆహారం అందించాలన్నారు. అదే విధంగా ప్రతి గర్భిణీ కనీసం 4 ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని ఫోలిక్ యాసిడ్, ఐరన్, కాల్షియం మందులు సకాలంలో వాడుతూ మంచి ఆహారం తీసుకోవాలన్నారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దీపక్‌కుమార్, వైద్యురాలు మౌనిక, అంగన్‌వాడీ టీచర్లు కృష్ణవేణి, శాంతకుమారితో పాటు ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



పోషణపై ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది, లబ్ధిదారులు

రేపటి నుంచి గణేశ్ నవరాత్రి ఉత్సవాలు

• నస్పూర్‌లో మరో కాణిపాకంగా పేరుగాంచిన లక్ష్మీగణపతి ఆలయం

• ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు

నస్పూర్‌లో నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన శ్రీలక్ష్మీ గణపతి ఆలయ ముఖద్వారం

సీసీసీ నస్పూర్, సెప్టెంబర్ 5: ఈ నెల 7 నుంచి గణపతి నవరాత్రి ఉత్సవాలకు నస్పూర్ పట్టణంలోని హౌసింగ్‌బోర్డుకాలనీలోని శ్రీలక్ష్మీ గణపతి ఆలయం ముస్తాబవుతున్నది. మంచిర్యాల జిల్లాలోనే ప్రసిద్ధి గాంచిన మరో కాణిపాకం సిద్ధివినాయక దేవాలయంగా శ్రీలక్ష్మీ గణపతి ఆలయం గుర్తింపు పొందింది. ఆలయ కమిటీ చైర్మన్ బీర్‌పూర్ రఘుపతిరావు ఆధ్వర్యంలో ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆలయాన్ని సుందరంగా అలంకరిస్తున్నారు. ఈ నెల 7న గణనాథుడిని ప్రతిష్ఠించి 9 రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. ప్రతి రోజూ ఆలయంలో గణపతి హోం, వినాయకుడి పూజా, నిత్యం 108 లీటర్ల పాలతో భక్తులచే మహా క్షీరాభిషేకం, మహా కుంకుమార్చన చేయనున్నారు. ఈ నెల 15న సిద్ధి బుద్ధి సమేత విజ్ఞేశ్వర స్వామి కల్యాణమహోత్సవం నిర్వహించనున్నారు. 17న అనంత చతుర్థశి రోజు గణపతి నిమజ్జన మహోత్సవం శోభాయాత్ర చేపట్టనున్నారు. నవరాత్రుల సందర్భంగా ప్రతి రోజూ నిత్యన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ చైర్మన్ రఘుపతిరావు కోరారు.

సివిల్ సప్లై హమాలీ కూలీ రెట్లు పెంచాలి

ధర్నా చేస్తున్న బొగే ఉపేందర్, సివిల్ సప్లై కార్మికులు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్/ఆసిఫాబాద్ టౌన్, సెప్టెంబర్ 5: గత ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన ఒప్పందం ప్రకారం జనవరి 2024 నుంచి సివిల్ సప్లై హామాలీ కార్మికుల కూలీ రేట్లను పెంచాలని కోరుతూ గురువారం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొగె ఉపేందర్ సివిల్ సప్లై కార్మికులతో కలిసి కలెక్టర్ కార్యలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న రేట్లకు అనుగుణంగా తమ కూలీ రేట్లను రూ.26 నుంచి 35 వరకు పెంచాలని, కార్మికులకు ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ ఏవో మధుకర్ సివిల్ సప్లై డీఎం నరసింహ స్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దివాకర్ గౌడ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

రెబ్బెన, సెప్టెంబర్ 5 : మండలంలోని ప్రజలు వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రామ్మోహన్‌రావు సూచించారు. వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలుపుతుండడంతో వాగులు, చెరువులు, పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అటువైపు వెళ్లవద్దని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా రెవెన్యూ, పోలీస్ శాఖకు సమాచారం అందించాలన్నారు.

దుప్పిని హతమార్చిన కేసులో ఇద్దరు రిమాండ్

పెంచికల్‌పేట, సెప్టెంబర్ 5: దుప్పిని హతమార్చిన కేసులో ఇద్దరిని రిమాండ్ చేసినట్లు పెంచికల్‌పేట ఎఫ్ఆర్వో అనిల్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం అటవీ ప్రాంతం నుంచి కుక్కలు దుప్పిని తరుముతూ గ్రామ సమీపంలోకి తీసుకురాగా మేర గూడకు చెందిన దుర్గం నవీన్, దుర్గం సదాశివ్ ఆ దుప్పిని హతమార్చినట్లు తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు గ్రామంలో తనిఖీ చేయగా వారి ఇండ్లలో దుప్పి మాంసం లభ్యమైందని వారిని విచారించగా నేరం ఒప్పుకోగా గురువారం సిర్పూర్ కోర్టులో హాజరు పరిచి వారికి రిమాండ్ విధించినట్లు తెలిపారు.

కుంటలో పడి ఒకరి మృతి

రెబ్బెన, సెప్టెంబర్ 5 : రెబ్బెన మండలం రంగపల్లి గ్రామానికి చెందిన దుర్గం బిక్కయ్య (50) పొలం పక్కన ఉన్న కుంటలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందినట్లు రెబ్బెన ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. దుర్గం బిక్కయ్య భార్య దుర్గం కమల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రైలు ఢీకొని ఒకరి మృతి

రెబ్బెన, సెప్టెంబర్ 5 : రెబ్బెన మండలంలోని గంగాపూర్‌కు చెందిన వసాకె శంకర్ (72) గురువారం గుర్తుతెలియని రైలు ఢీకొని మృతి చెందినట్లు కాగజ్‌నగర్ జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ సురేశ్‌గౌడ్ తెలిపారు. డబ్బుల కోసం రెబ్బెనకు వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో ఆసిఫాబాద్ రోడ్ రైల్వే స్టేషన్ గంగాపూర్ రైల్వే గేట్ మధ్య రైల్వే ట్రాక్ దాటుతుండగా బల్లార్ష వైపు నుంచి మంచిర్యాల వైపు వెళ్తున్న గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో మృతి చెందాడు.

బైక్ దొంగల అరెస్ట్

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 5: కొంత కాలంగా బైకులు దొంగతనం చేస్తూ తప్పించుకు తిరుగుతున్న ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మంచిర్యాల పట్టణ సీఐ బన్సీలాల్ తెలిపారు. గురువారం ఆయన తెలిసిన వివరాల ప్రకారం సాయంత్రం ఐబీ చౌరస్తాలో ఎస్ఐ సనత్‌కుమార్, సురేశ్, సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా సున్నం బట్టివాడకు చెందిన నిమ్మల కుమార్, నెల్లి సాయి కుమార్ రెండు ద్విచక్ర వాహనాలపై బెల్లంపల్లి చౌరస్తా వైపు నుంచి వస్తుండగా వారిని ఆపి డాక్యుమెంట్లు పరిశీలించగా వారి వద్ద ఎలాంటి పత్రాలు లేకపోవడంతో వారిని విచారించగా మంచిర్యాల, లక్షెట్టిపేట్, కాసిపేట్‌లో ద్విచక్ర వాహనాలను దొంగిలించి వాటిని తమ ఇంట్లో దాచిపెట్టి, రేచినిలో విక్రయించేందుకు వెళ్తున్నట్లు ఒప్పుకున్నారు. సున్నంబట్టివాడలోని దాచి ఉంచిన మరో నాలుగు బైక్‌లతో పాటు మొత్తం ఆరు బైకులను స్వాధీనం చేసుకొని ఆ ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు ఒకరికి జైలు

జైపూర్, సెప్టెంబర్ 5: గురువారం జైపూర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డ మేరుగు వెంకటేశ్‌కు 7 రోజుల జైలుశిక్ష విధిస్తూ చెన్నూర్ మెజిస్ట్రేట్ తీర్పు చెప్పారు. ఎస్